# గోవింద.. గోవిందా!

## - చెరుకూరి వెంకట్రావు

సాయంత్రం ఐదున్నర. ఆఫీసునుంచి సరాసరి ఇంటికొచ్చి సైకిల్ స్టాండు వేసి కూనిరాగం తీస్తూ హుషారుగా చేతిలోని స్వీటు పేకెట్టుతో ముందు వరండాలోకి వచ్చి...

''పారూ...పారూ...ఎక్కడున్నావు. త్వరగా రావోయి. ఏమిటీ ఆలశ్యం. నీకో శుభవార్త...'' అంటూ మళ్ళీ కూనిరాగం తీస్తూ ఇల్లంతా హడావుడి చేసేస్తున్నాడు నలభై అయిదేళ్ళ రామనాధం.

భార్య పార్వతి వంటింట్లోంచి వస్తూ...

''నా పేరు పారూ కాదు పార్వతి'' అంది.

''సరేలేవోయ్...తెలుసులే.''

''ఏమిటటా అంత హడావుడి చేసేస్తున్నారు...''



''నాకు ప్రమోషన్ వచ్చిందోయ్. నేను ఈ రోజు నుంచి ఆఫీసు సూపర్నెంటుని. ఆఫీసంతటికీ నేనే ఇన్‌ఛార్జిని'' అంటూ చేతిలోని స్వీటు పేకెట్టు విప్పి ఇద్దరూ చెరో స్వీటు తీసుకుని-

''మరి నాకు కంగ్రాట్సు చెప్పక్కర్లేదా?'' అంటూ రామనాధం పార్వతి మొహంలోకి నవ్వుతూ చూస్తుంటే-

పార్వతి రామనాధం చెయ్యి పట్టుకుని పరుగు లాంటి నడకతో బెడ్‌రూమ్‌లోకి తీసుకునివెళ్ళి తలుపు వేసేసి మొగుణ్ణి వాటేసుకుని రెండు బుగ్గలూ ముద్దెట్టుకుని ''కంగ్రాట్యులేషన్స్'' అంటూ తలుపు తీసుకుని పైకొచ్చేసింది ఎక్కడ పిల్లలు ట్యూషన్ నుంచి వచ్చేస్తారో అనే భయంతో.

రామనాధం ఈ అనుకోని సంఘటనకు మురిసి పోతూ రెండు బుగ్గలూ ఓ మారు తడుముకు న్నాడు.

• • •

పార్వతి వంటిల్లు సర్దుకుని వచ్చేసరికి రాత్రి పదయింది. పిల్లలిద్దరూ వాళ్ళ గదిలో నిద్రపోతు న్నారు.

తనూ గదిలోకి వెళ్ళి తన మంచంమీద నడుం వాల్చింది.

రామనాధం తన పక్కమీద పడుకుని ఏదో తెలుగు వారపత్రిక చదువుతున్నాడు.

''ఈ సంతోషంలోనైనా నా మాట వినకపోతారా? ట్రై చేద్దాం'' అనుకుంటూ...

''ఏమండీ'' అంటూ పిల్చింది పార్వతి గోముగా.

జవాబు లేకపోతే మళ్ళీ ''ఏమండోయ్ శ్రీవారూ'' అంటూ కొంత స్థాయిని పెంచి పిలిచింది.

''వినిపించిందిలే... ఏమిటట?''


''నాకో అనుమానం. మీరిప్పుడు ఆఫీసు సూపర్నెంటు అవునా. ఆఫీసు స్టాఫంతా మీ కంట్రోల్లో వుంటారంటున్నారు కదా!''

''అవునూ..ఏం సందేహమా?''

''అబ్బా...అది కాదండీ. మీ గెటప్ మార్చుకోవాలి. ముందుగా మీ తెల్లజుట్టుకు డై వేయించుకోవాలి.''

''అమ్మమ్మమ్మమ్మ...ఎంతకేనే తగుదువే నువ్వు.

## కలిసుందాం రా! అంటున్న దాసరి



దాసరి ఎలా అయినా పెక్యూలియర్ పెర్సన్ అని ఇండస్ట్రీలో అందరికీ తెల్సిందే. చాలా కారణాలవల్ల ప్రముఖ నిర్మాత, పాత్రికేయుడు అయిన రామోజీరావుతో గొడవపడ్డాడు అప్పట్లో దాసరి. అయితే ఇటీవలన ఎందుకో అతనితో కలిసి ఉండాలని కోరికపుట్టి తన కూతురి పెళ్ళివంకతో అతనింటికి కూడా వెళ్ళి పిలిచి (సతీసమేతంగా) వచ్చాడు. దాసరి రాజకీయాలు తెలిసేనేమో రామోజీరావు పెళ్ళికి వెళ్ళనేలేదు. ఏది ఏమయినా కాంట్రావర్సీకి దూరం ఇతను. అయినా దాసరికి ఇవేవీపట్టవు. అతనికి అవసరం అనుకుంటే ఎంతకయినా తెగించే నేర్పూ ఉన్న వ్యక్తి దాసరి. ఏది ఏమైనా కలిసి వుండటం మంచిదేగా!

## బుల్లి టైటానిక్ హీరోయిన్

టైటానిక్ హీరోయిన్ కేట్‌విన్స్లెట్ గుర్తుంది కదా మీ అందరికీ! ఎలా మర్చిపోతార్లెండి అంతటి అందాన్ని. మరి 24ఏళ్ళ ఈమె తల్లి అయింది తెల్సా? ఆమె భర్త 26 సంవత్సరాల జిమ్ థ్రెప్లెటన్ హాలివుడ్ దర్శకుడు. 'తల్లి కావడంకంటే మరో అదృష్టం ఏముంటుంది' అంటూందీమె! నిజమే! కరెక్ట్‌గా చెప్పింది అసలైన హీరోయిన్.

- విరాజి

చుట్టు తిరిగి నీ పాయింటుని అటు నుంచి నరుకొస్తున్నావన్నమాట!''

''చూడు పార్వతీ! నువ్వు వంద చెప్పు, వెయ్యి చెప్పు. నా జుట్టుకి మాత్రం రంగు వేయించుకోనుగాక వేయించుకోను అంతే. రెండురోజులకోమారు ఈ టాపిక్ తీసుకొచ్చి నన్ను పిచ్చివాడ్ని చేసేస్తున్నావు గదే! నీకెన్నిమార్లు నచ్చచెప్పనే... జుట్టు తెల్లగా వుంటే పదిమందిలోనూ పెద్దమనిషి తరహాగా వుంటుందనీ, నా మాటకి విలువ వుంటుందనీ... ఆఫీసులో ఏదైనా చిక్కు సమస్యలు వస్తే ఇటు సూపర్నెంటుగానూ, అటు పెద్దవాణ్ణిగానూ ముందు నా సలహా అడుగుతారే. పై ఆఫీసర్లకి పెద్దవాణ్ణిగా, సీనియర్‌గా మంచి అభిప్రాయముంటుందే. సమయం వస్తే నాకు వాళ్ళు సహాయం చేస్తారే. మీటింగులకీ, పార్టీలకి వెళ్లినా ముందు వరుసలోనే నా సీటే.

ఇక ఊళ్ళోనంటావా! బస్సుల్లో నిలబడి ప్రయాణం చెయ్యక్కర్లేదు. 'రా పెద్దాయనా, కూర్చో' అని సీటిస్తారు. రేషను షాపుల్లో క్యూలో గంటలకొద్దీ నిలబడనక్కర్లేదు. 'రా పెద్దాయనా. ముందు నువ్వు తీసుకుపో. ఎప్పట్నుంచి ఉన్నావో పాపం' అంటూ షాపువాడు పిలుస్తాడు.


ఇన్ని లాభాలున్న నా తెల్లజుట్టుకి రంగేయించుకోమంటావేమిటే ఖర్మ. నీ మతిగానీ చెడి పిచ్చి పట్టిందా కొంపదీసి...''

''అయిందా మీ గోల'' అంది పార్వతి విసుగ్గా.

''నేనింత చెప్పి ఆఖరుసారిగా నీకు బ్రెయిన్‌వాష్ చేద్దామనుకుంటే నీకిది గోలగా వుందా? ఛీ... ఛీ!''

''అబ్బా నేచెప్పేది కూడా కాస్త వినండీ శ్రీవారూ! మన పక్కింటి ఆంజనేయులుగార్ని చూడండి. ఇంక రెండేళ్లే సర్వీసుందని మీరే కదా చెప్పారు. అంటే ఆయన మీకంటే పదకొండేళ్ళు పెద్ద. అయినా ఆయన జుట్టు చూసేరా? ఎంత నల్లగా నిగనిగలాడిపోతుందో! ఎంత హుందాగా ఆఫీసుకెళతారో!

ఆయన భార్య కాంతమ్మగారు ఓరోజు ఏదో మాటల్లో చెప్పారు వాళ్ళాయన చాలా కాలం నుంచీ జుట్టుకి రంగు వేసుకుంటున్నారనీ. 'అన్నయ్యగార్ని కూడా రంగేయించుకోమని చెప్పమనీ నాకు సలహా కూడా ఇచ్చారు. ఆఖరికి మన పనిమనిషి రంగమ్మ కూడా చెప్పింది బాబుగార్ని రంగేయించుకోమనండని.''




''సరేలే. చాలా టైమయింది. పడుకో'' అంటూ పక్కకి తిరిగి పడుకున్నాడు.

• • •

మర్నాడు రామనాథం ఆఫీసుకెళ్లి తన పని తను చేసుకుంటుంటే ఆఫీస్ స్టాఫ్ ఒక్కరొక్కరే వచ్చి కంగ్రాట్స్ అంటూ ఆప్యాయంగా చేతులు కలుపుతూ వాళ్ళ వాళ్ళ సీట్లల్లోకి వెడుతున్నారు.

శంకరం మాత్రం కంగ్రాట్స్ చెప్పి పక్కకి నించున్నాడు.

''ఏం శంకరం! నీ సీటుకి వెళ్ళలేదే!''

''అబ్బే ఏం లేదండీ'' అంటూ నసుగుతూ...''మీకో సలహా. మీరు సూపర్నెంటు అయ్యారు. మీ గెటప్ మార్చాలి. జుట్టుకి రంగేయించుకోవాలి. మీరు పొట్టికదా షూస్ వేయాలి. టక్ చేయాలి. అప్పుడు చూడండి సార్...''

''ఊ... సరేలే. నీ సీటుకెళ్లి నీ పని చూసుకో.''

రెండోరోజున కూడా ఇంకో ఇద్దరు ఆఫీసు స్టాఫు అదే సలహా.

రామనాథానికి మతి పోయినట్లనిపించింది.

ఇంట్లో పెళ్ళాం గోల, ఆఫీసులో స్టాఫు గోల, పక్కింటి ఆవిడ, ఆఖరికి ఇంటి పనిమనిషి కూడా అదే గోల.

వీళ్లందరికీ ఎందుకూ నా జుట్టు గొడవ? విసుక్కుంటూ మళ్ళీ ఆలోచించసాగాడు.

ఆఖరికి ఓ నిర్ణయానికి వచ్చి ఏదో మంచికో చెడుకో ఇంతమంది సలహా ఇస్తుంటే జుట్టుకి డై వేయించుకోవడమే ఉత్తమం అనుకున్నాడు.

ఇష్టం లేకపోతే కొన్నాళ్ళ తరువాత మానేస్తే సరి అని కూడా అనుకున్నాడు.

మర్నాడు ఆదివారం. ఆఫీసుకి సెలవు.

తన పర్మినెంట్ సెలూన్‌కి వెళ్లాడు రామనాథం.

ఎవరికో డై వేస్తున్నాడు బార్బరు నరసింహ.

''కూర్చోండి సార్. తర్వాత మీదే'' అన్నాడు.

నాతో చనువుకొద్దీ ''మీరు కూడా డై వేయించుకోండి సార్. చాలా బాగుంటుంది. మీ లైఫ్‌లో ఇది కూడా చూసేయండి సార్.''

'ఆఖరికి వీడు కూడా నన్ను వదిలేటట్లు లేడు' మనసులో అనుకుంటూ–

''ఊ...సరే నీ ఇష్టమేకానీ'' అంటూ కుర్చీలో కూర్చున్నాడు అసహనంగా.

• • •

ఇంటికొచ్చి ''పార్వతీ...ఎక్కడున్నావోయ్. చూడు ఇప్పటికి నీ కళ్ళు చల్లబడ్డాయా?'' అంటూ శ్రీమతిని పిలిచాడు రామనాథం.

పార్వతి లోపల్నించి వచ్చి మొగుడ్ని చూసి –

''అబ్బా! ఇప్పుడెంత బాగున్నారండీ. ఎంత నల్లగా వుందండీ మీ జుట్టు? మిమ్మల్ని పోల్చుకోలేకపోయాను సుమండీ'' అంటూ ''ఏవర్రా పిల్లలూ...ఎవరొచ్చారో చూడండర్రా!''

''ఎవరొచ్చారమ్మా?'' అంటూ గదిలో చదువుకుంటున్న ఇద్దరు పిల్లలు పైకొచ్చారు.

''ఇంకెవర్రా మీ నాన్నగారు. ఎలా మారిపోయారో

చూడండ్రా!''

''అవునమ్మా నాన్నగారే. జుట్టుకి రంగేయించుకు న్నట్టున్నారు. ఇప్పుడెంత బాగుందో నల్లగా నాన్నగారి జుట్టు'' అంటూ మురిసిపోతూ రామనాధాన్ని చుట్టే సారు పిల్లలిద్దరూ!

• • •

మర్నాడు ఆఫీసుకి తయారవుతూ జుట్టుకి లైట్‌గా నూనె రాసి దువ్వుకుని అద్దంలో చూసుకుని తనలో తనే మురిసిపోయాడు. టక్ చేసుకుని షూ వేసుకు న్నాడు. మళ్లీ అద్దంలో వెనక్కీ పక్కలకీ ఎదురెదు రుగా అన్ని కోణాల్లోనూ చూసుకుని 'ఫైన్' అని తనలో తనే అనుకుంటూ ''పారూ...పారూ'' అంటూ గట్టిగా పిలిచాడు గదిలోంచి.

పార్వతి గదిలోకి వచ్చి మొగుడి గెటప్ చూసి ఆశ్చ ర్యంగా బుగ్గమీద వేలేసుకుని...

''ఇప్పుడు మీరు సూపర్నెంటు. యు లుక్ వెరీ స్మార్ట్'' అంటూ కాంప్లిమెంట్ ఇచ్చి గదిలోంచి పైకొ చ్చేస్తుంటే ''ఆగు'' అంటూ చెయ్యి పట్టుకుని దగ్గ రకు తీసుకుని రెండు బుగ్గలూ ముద్దెట్టుకుని... ''నీ కాంప్లిమెంట్‌కి నా థేంక్సు'' అంటూ ఇద్దరూ గది లోంచి పైకొచ్చేసారు.

• • •

ఆఫీసు స్టాపంతా రామనాధాన్ని పొగడ్తలతో ముంచె త్తేసారు. 'స్మార్ట్ అండ్ యంగ్ సూపర్నెంటు' అంటూ చిన్న బిరుదు కూడా ఇచ్చేసారు.

జవాబుగా రామనాధం పెదాలమీద ఓ చిరునవ్వు.

ఇలా ప్రతినెలా రొటీనుగా రంగు వేయించు కుంటూ ఎప్పుడూ ట్రిమ్‌గా వుండేవాడు.

ముఖ్యంగా శ్రీమతితో ఏ నసా లేకుండా ఉన్నం దుకు హాయిగా, ప్రశాంతంగా రోజులు గడిపేస్తు న్నాడు రామనాధం.

ఓరోజు హఠాత్తుగా 103 డిగ్రీల జ్వరంతో ఆఫీసు నుండి ఇంటికొచ్చాడు.

రెండురోజులైనా జ్వరం తగ్గలేదు. డాక్టరుకి చూపిస్తే పరీక్షచేసి టైఫాయిడ్ జ్వరమన్నాడు. తగ్గడా నికి కొంత టైం పడుతుందన్నాడు.

ఇంజెక్షను ఇచ్చి మందులు రాసిచ్చాడు. ఇరవై రోజులు అవస్థలు పడ్డాడు. జ్వరం తగ్గు ముఖం పట్టింది. మామూలు మనిషయ్యేసరికి ఇంకో పదిరో జులు పట్టింది.

ఓరోజు అద్దంలో చూసుకున్నాడు రామనాధం. మూర్ఛ పోయినంత పనయింది. తేరుకుని ''పార్వతీ'' అంటూ అరిచాడు.

అతని అరుపుకి హడిలిపోయి ఏమయిందో అను కుని పార్వతి గదిలోకి వెళ్లి చూస్తే...

''నా జుట్టు...నా జుట్టు ఇదేమిటి ఇన్ని రంగులు...తెలుపు, నలుపు, రాగి టెక్నికలర్‌గా తయారయ్యిందీ'' అంటూ శూన్యంలోకి పిచ్చివా డిలా చూస్తూ జుట్టు పీకేసుకుంటూ గదంతా తిరిగే స్తున్నాడు రామనాధం.

చింతనిప్పుల్లాంటి కళ్లతో భార్య కళ్లల్లోకి సూటిగా చూస్తూ–

''చూసావే నా జుట్టు. తినేసేవుగదే రంగు వేయిం చుకోమనీ. ఇప్పుడెన్ని రంగులో...బాగుంది కదూ. ఇలా ఆఫీసుకెలా వెళ్ళేదే? నా ఖర్మ...నా ఖర్మ'' అంటూ మంచం మీద కూలబడ్డాడు రామనాధం.

''ఏమండీ మీరు జబ్బుపడ్డ మూలాన టైముకి రీటచ్ చేయించలేక పోయారు. రంగు ఫేడైపో యింది. మళ్లీ డై వేయించుకుంటే ప్రాబ్లమ్ లేదు'' అంటూ భయం భయంగా మొగుడికి నచ్చచెప్ప చూసింది పార్వతి.

కోపం పట్టలేక మంచంమీదున్నవాడల్లా ఒక్క మారు క్రింది కురికి భార్య దగ్గరకొచ్చి–

''ఏమిటే అంటున్నావు? మళ్లీ రంగేయించుకో వాలా? ప్రాబ్లం సాల్వయిపోతుందా? ఛీ...ముందు నువ్వు అవతలికి పో. ఊ...గెటవుట్'' అంటూ రామ నాధం ఒక్క కేక వేసేటప్పటికి...

పార్వతి ఏం మాట్లాడకుండా గదిలోంచి బయ టకు వచ్చేసింది విచారంగా.

ఆ రోజు భోజనంలేదు. తన ఇష్టదైవం వెంకటేశ్వర స్వామిని తల్చుకుంటూ పడుకున్నాడు రామనాధం.

కాసేపటికి నిద్ర పట్టేసింది.

నిద్రలో కల.

కలలో స్వామి దర్శనం.

''నాయనా రామనాధం! నీ సమస్య నాకర్ధమైంది. ఇది నీ స్వయంకృతాపరాధం. అజ్ఞానంలో పడి అశాంతిని తెచ్చుకున్నావు. నీ వయస్సునుబట్టి జుట్టు తెల్లబడడం స్వభావికం. అది నీ పెద్దరికానికి చిహ్నం. నీవు నా కొండకొచ్చి తలనీలాలర్పించి నన్ను దర్శించుకో. నీకు శుభం కలుగుతుంది.''

''స్వామీ! ఇంతకీ నా జుట్టుకి ఏ రంగు ప్రసాది స్తావు? తెలుపా, నలుపా, రాగిరంగా'' అంటూ అడి గాడు రామనాధం అమాయకంగా.

''మూర్ఖుడా! ఇంకా నీకీ రంగుల వ్యామోహం పోలేనట్టుంది...నేనింత చెప్పినా... నీ ఖర్మ'' అంటూ మాయమైపోయాడు ఆ సప్తగిరీశుడు.

''స్వామీ...

స్వామీ...

క్షమించుస్వామీ''

అంటూ తను తిరుపతి వెళుతున్నట్లు ఓ కాగితం మీద రాసి బల్లమీద పెట్టి బస్టాండుకి బయలుదేరాడు రామనాధం.

★

## లెక్కల్లో పూర్

''ఏరా రామూ.. 20 లెక్కలు చెయ్యమంటే పది లెక్కలే చేసావేం?'' ప్రశ్నించాడు టీచర్.

''మా నాన్న లెక్కల్లో పూర్ సార్! అందు కని.''

''మరి మొన్న అన్ని లెక్కలు కరెక్టుగానే చేసావు కదా?!''

''ఆరోజు మానాన్న కేంప్‌కెళ్లారని అన్నీ నేనే చేసాను సార్'' చెప్పాడు రాము.

## చుట్టాలు

స్వీట్‌షాప్‌కెళ్లిన పింకీ–

''మొన్న మీదగ్గరకొన్న స్వీట్స్ కేజీ ఇమ్మంది మా అమ్మ'' అంటూ డబ్బులిచ్చింది.

''అంత బాగున్నాయా స్వీట్స్?!'' ఆసక్తితో అడిగాడు షాప్‌ఓనర్.

''ఏమోనండీ! వారం రోజుల నుంచి ఉన్న చుట్టాలు అవి తిని వాళ్ల ఊరు వెళ్లిపోయార్ట. మళ్లీ నిన్న ఇంకొంతమంది వచ్చారు- అందు కని..'' సమాధానం ఇచ్చింది పింకీ.

- తరిగొప్పుల విఎల్లెన్ మూర్తి (హైదరాబాద్)

## చూస్తున్నా

''నీతోపాటు చదువుతున్న మన ఎదురింటి వాళ్ళమ్మాయి కృష్ణవేణిని చూశావురా చక్కగా చదివి ఫస్టుక్లాసులో పాసయ్యింది'' తన కొడుకుతో అన్నాడు తండ్రి.

''రోజూ ఆ కృష్ణవేణిని చూస్తుండబట్టే కదా నేను ఫెయిలయ్యింది'' తండ్రితో చెప్పాడు వంశీ.

- చందూ వంశీ (ప్రొద్దుటూరు)

